


నేను ఇంట్లోనుంచి వరండాలోకి వచ్చేసరికి వరండాలో క్రింద బాసాపెట్లేసుకుని ఓ సాధువులాంటతను కూర్చుని కనిపించాడు! నిజానికి ఆయన్ను నేనుగా చూడటం ఇదే మొదటిసారి. ఎందుకొచ్చాడో... అలా క్రింద ఎందుకు కూర్చున్నాడో? అన్ని కుర్చీలు కనిపిస్తుండగా అర్థం కాలేదు! దగ్గరికెళ్ళి మీరు మొదట అక్కడ నుంచి లేచి ఈ కుర్చీ పైన కూర్చోండి అని అడిగాను. నవ్వాడతను... ఆశీర్వదిస్తున్నట్లుగా నా వైపు చేయి చూపి... నవ్వు నిండుగా... పరిపూర్ణంగా అనిపించింది! చూపు, సూటిగా... ఆకర్షణీయంగా ఉంది! ఏం పని మీద వచ్చారు? అని అడిగాను.

'అపరాణ్ణపు వేళయ్యింది.. క్షుదార్తి తీర్చుకొనడం కోసం వచ్చాను' అన్నాడు. ఆయన ఎంత అర్థంగాని పదాలలో చెప్పినా అన్నం కావాలంటున్నాడనేది అర్థమయి లోనికెళ్ళి అమ్మతో చెప్పాను...

అమ్మ 'అన్నం ఉంది చేతులూ కాళ్ళూ కడుక్కోమను' అంది.

నేను వరండా దాకా వచ్చి లోట్లో నీళ్ళు తెచ్చి ఆయన దగ్గరగా వచ్చి 'కాళ్ళూ చేతులూ కడుక్కోండి భోంచేద్దురు గాని' అన్నాను.

'అలాగే! అన్నట్లు తలూపి... నా చేతిలోని రాగి చెంబును తీసుకొని కదలకుండా చేయి వరకూ కడుక్కుని 'ఇకపట్రా' అన్నట్టుగా చూసాడు.

'లోనికి రాండి' అన్నాను.

'ఇక్కడే బావుంది' అన్నాడు.

'అమ్మ ఇస్తరిలో అన్నం పెట్టుకుని దానిలోనే కూరలు వేసుకొని ప్లేటులో పెట్టుకొని తీసుకొని వచ్చింది! ఆయన ముందుంచి ప్లేటుతీసేసింది. అయితే అతగాడు మాత్రం దానిక్రింద ఉన్న, ఇస్తరిని కూడ తీసేసి సిమెంటు చెప్టాపైననే భోంచేసాడు.

నిజంగా అతన్నేమి అనాలో అర్థం కాలేదు! ఇలా నేలపై భోంచేయడం వల్ల జరిగేదేమిటో? అంటుపట్టి చావలేదు.

అతగాడు మాత్రం అరమరికలు లేకుండా భోంచేసి 'బ్రేవ్'మని తేన్చి మరీ బాసాపెట్టు విప్పాడు! లేచి బయటకెళ్లి చేతులూ కాళ్ళూ మొఖమూ కడుక్కొని లోనికొచ్చి కూర్చున్నాడు! పదినిముషాలు కళ్ళు మూసుకుని కదలక, మెదలక కూర్చుని 'బాబా' సుబ్రమణ్యం 'నాభి' దొరుకుతుందా? అన్నాడు తాపీగా.

'ఆ!' అన్నాను.

'ఎక్కడ'

'మా నర్సింహాచారి దగ్గర.

'అయితే ఓ 'తులం తెప్పించు' అన్నాడు.

'అట్టాగే' అని నర్సింహాచారి కోసం కబురెట్టాను! "ఓ సాధుగారొచ్చాడు. ఆయనకు చిలుములోకు 'నాభి' కావాలట అని అతనే ఇమాలులో ఉన్నాడో తెలియదు కానీ నాభి తీసుకొని స్వయంగా అతగాడే వచ్చాడు. తెచ్చినది అతనికిచ్చాడు భద్రంగా.

ఈ నాభిని చిలుములో వేసి వెలిగించి పుష్టిగా రెండు దమ్ములు పీల్చి "ఈ ఇంటి అడుగున ఎముకలున్నాయి అందుచేత మనిషి అన్నవాడికి ఇక్కడ అభివృద్ధి అంటే ఏమిటో కనిపించదు' అన్నాడు.

నా గుండె లబక్కుమంది. ఇంకా ఏమేం చెపుతాడోనని! అనుకున్నంతా అయింది.

'పాషాణం లాంటి బండపైన బరువుగా ఉంది! అది తలభారం లాంటిది. దాని తీసేయండి! అని కొద్దిగా ఆగి "ఈ ఇల్లు ముందున్న కాంపౌండులోనే దీన్ని కడితే మీరు కుభేరులయ్యేవారు" అన్నాడు.

ఇంతలో ఆగబట్టుకోలేక నర్సింహాచారి ఆయన ఎదురుగా చేరి 'నా సంగతి చెప్పు స్వామీ' అన్నాడు వినయంగా నమస్కారం చేస్తూ! ఓ నిముషం అలాగే ఉండి. మళ్ళీ ఓ దమ్ముపీల్చి 'నీ తమ్ముణ్ణి' ఎదుటపక్షం వాళ్ళు చంపేసారు గదూ? అడితోనే మీ అదృష్టం కూడా పోయింది! మీది ఇక నక్కల బ్రతుకే అని వెళ్ళమన్నట్లు సైగచేసాడు.

అదే టైంలో. మా ఊరి కరణం గారు మా నాన్న కోసం లోనికొచ్చారు. ఈయన వస్తూనే 'నాన్నగారు న్నారా? అనడిగాడు నన్ను'

'తలవూపాను' ఉన్నాడన్నట్టు. మార్చునేందుకు కుర్చీ చూపుతూ.

ఈ లోపు సాధు అరకొరగా కళ్ళు తెరచి...

'మీరు కరణీకం చేస్తారు కదూ' అన్నాడు.

'ఆ...' అవును అన్నాడు కరణం గారు. అప్పుడే అతగాడ్ని శ్రద్ధగా చూసి.

'సీతమ్మతో మీ సంబంధం ఇంకో వాళ్ళు ఏళ్ళ వరకే సాగుతుంది' అన్నాడు కళ్ళు మూసుకొనే.

పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టయింది కరణం గారికి. ఈ సీతమ్మ ఆయన భార్య కాదు! ఊళ్ళోని ఓ కామందు రెండో భార్య! ఈయనకు ఆవిడతో అక్రమ సంబంధం ఉంది! అదీ చాలా కాలం నుంచి ఉన్నా చాలా గుట్టుగా నడుపుకొస్తున్నాడు! ఎవ్వరికీ అనుమానం రానిరీతిగా. ఇది ఈయనకెలా తెల్సిందో అర్థం అయిచావక చానా తికమక అయి ఈ సాధువు ఎదురుగా చతికిలబడి, రెండు చేతులూ ఎత్తి నమస్కరించాడు! 'మహానుభావా! ఇక ఆపుతారా!' అన్నట్టు చూస్తూ. ఇది కూడా గమనించినట్లుంది సాధు. ముసకవ్వు నవ్వి 'ఇక ఆపుతానులెనై' అని ఎనభై తొమ్మిది ఏళ్ళుంటుంది నీ

జీవి ఈ కట్టెలో! అప్పటి దాకా నీకొచ్చే ఆటుపోటేం లేదు! ఇట్టా గాకపోయినా పెద్ద బాధలయితే ఉండవు! అన్నాడు తాపీగా.

'నా మనుమలూ, మనుమరాండ్రూ' అన్నాడు కరణం గారు.

'ఫరవాలేదు... కులాంతరం జరిగినా బాగానే ఉంటారు అన్నాడు.'

'అదేంటి స్వామీ?' అన్నాడు గాబరాగా బాధపడు లుతుండగా.

'అదంతే' వెళ్ళు 'లే' అన్నాడు.

లేచాడు. ముఖానికి పట్టిన చమటను తుడుచుకుం టూ 'ఇదెక్కడి ఆపాధ్యం' అనిపించిందాయనకు.

ఇంతలో మా నాన్నగారు లేచి బయటకొచ్చాడు.

ఆయన్ని చూసి 'ఇదిగో' నువ్వు కారణ జన్ముడివి! నీతో అనేక సంవత్సరాలుగా పాడుబడివున్న కాకతీయుల కాలం నాటి వేయిస్తంభాల గుడిలోని త్రిమూర్తులకు పూజారికాలు ప్రారంభమవుతాయి. ఇక్కడా శివరాత్రి చేస్తూనే పోతావు. ఓ మళయాళ బ్రాహ్మడు నువ్వు చేసే తంతుకు సహాయపడతాడు. నీ జీవికి ఇక్కడ లక్టే మాకలు లెవ్వు! అని కళ్ళు మూసుకున్నాడు. మా నాన్నగారు వస్తున్న వాడల్లా ఈయన మాటలు విని అలాగే నిల్చుండిపోయాడు! తిరిగి నిలుమున కదిలించి మరో బుక్క పీల్చి నావైపు తిరిగి 'ఇంకా నాళి ఉందా? అన్నాడు. నేను వరసింపోచారి వైపు చూసాను! ఆ ఇంకొంచెం ఉండాలి' అన్నాడు.


'తీసుకురా! ఉంటే' అన్నాడు.

చకచకా వరండా దిగి సైకలెక్కి వెళ్ళిపోయాడు ఆచారి!

ఆ తరువాత కరణం గారు సాధువు దగ్గరికొచ్చి 'స్వామీ తమకు బట్టలు ఇవ్వాలని ఉంది. నేను నాకోసం దాచుకున్న జత ఉంది తెచ్చి ఇస్తాను' అన్నాడు.

'వెళ్ళిరా' అన్నాడు కళ్ళుమూసుకునే.

పది నిముషాలలో పరుగున వెళ్ళి వచ్చాడు కరణం గారు పంచలతో.




'బట్టలిచ్చాడు సాధువుకు.'

'ఇది వద్దురా!' అని నవ్వాడు సాధు.

'కారణం స్వామీ!' అన్నాడు భయపడుతూనే కరణం గారు!

'ఇవి నువ్వు దాచుకున్నవి కావు! కొట్లో తెచ్చావు! మీ ఆవిడ ఆ బట్టలు ఇచ్చేందుకు వప్పుకొనకపోతే ఇవి పట్టుకొచ్చావు అంతే కదూ?' అన్నాడు.

తల దించుకుని 'అంతే... అంతే స్వామీ' అని తిరిగిలేచాడు!

'అక్కర్లేదులే... వెళ్ళు నాకు కోపం లేదు. రాదు... వెళ్ళు. అంతే అన్నాడు తిరిగి. కరణం గారి ఊసెత్తలేదు. ఓ ఘంట ఉండి ఆయన వెళ్ళిపోయాడు.. కొంచెం దిగులుగా.

సాయంత్రం అవుతుండగా నా వైపు చూసి 'పళ్ళుతే' అన్నాడు.

ఇంట్లో ఉన్న అరటి పళ్ళిచ్చాను. పూర్తిగా తిన్నాడు. మంచి నీళ్ళు త్రాగాడు. లేచాడు! ఇదిగో మార్యాష్టమయ మవస్తూందిరా! నేను జవానానంతో. ఉండకూడదు! వ్రతభంగం అవుతుంది! ఉదయం ఇటుగా వెళ్ళేప్పుడు వచ్చి వెళ్తాను!' అని లేచి వరండా దాటి మెట్లు దిగాడు!

రోడ్డెంట పడి వెళ్ళిపోయాడు! ఆ రాత్రి జోరున వర్షం పడింది! పాపం ఎలా ఎక్కడ ఉన్నాడో అనిపించింది!

ఉయితే అన్నమాట ప్రకారం సాధువు తెల్లరాక వచ్చాడు! 'అన్నం తిని వెళ్తాను రా' అన్నాడు! పెట్టింది అమ్మ!

మమ్మల్ని ఆశీర్వదించి వెళ్ళిపోయాడు! ఆ తరువాత అతను చెప్పినట్లుగానే మా నాన్న గారికి జరిగింది! ఓ మళయాళీ బ్రాహ్మడు మా నాన్న కోర్టువనిపై వెళ్ళినపుడు తటస్థపడడం వేయిస్తంభాల గుడిలో మూడు సంవత్సరాలు పూజారికాలు చేయాలనడం, మా నాన్న వప్పుకొని మున్సిపల్ పర్మిషన్ తీసుకొని నీళ్ళు పంపు వేయించడం, ఆ తరువాత పూజారికాలు, యజ్ఞమూ నిర్వహించడం జరిగింది! ఆయన్ని మా నాన్న ఒకనాడు ఇలా ఓ సాధు అన్నాడని అంటే "అవును వాళ్ళకు కర్ణపిశాచి ఉంటుంది. అది చెపుతుంది" అన్నాడు. మరి ఈ కాలంలో కూడా ఈ దుష్టాంతరాలేమిటో? అర్థం గారు.

●